## :: శ్రీమద్భగవద్గీత – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 09.11.2020 ::

**01.** పల్లవి :

ముద్దులు మోమున ముంచగను ।
నిద్దపు కూరిమి నించీని ॥ ॥ ముద్దులు ॥

**02.** చరణం :

మొలచిరుగంటలు మువ్వలు గజ్జెలు ।
గలగలమనగా కదలగను ।
ఎలనవ్వులతో ~~ఈ~~తడు వచ్చి ।
జలజపు చేతలు చాచీని ॥ ॥ ముద్దులు ॥

**03.** చరణం :

అచ్చపు గుచ్చు ముత్యాల హారములు ।
పచ్చల చంద్రాభరణములు ।
తచ్చిన చేతుల తానె దైవమని ।
అచ్చట నిచ్చట ఆడీని ॥ ॥ ముద్దులు ॥

**04.** చరణం :

బాలుడు కృష్ణుడు పరమ పురుషుడు ।
నేలకు నింగికి నెరి పొడవై ।
చాల వేంకటాచలపతి తానై ।
మేలిమి చేతల మించీని ॥ ॥ ముద్దులు ॥

\- - -